bpni

putting child nutrition
at the forefront
of social change

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు 2024
# (ఆగస్టు01-07)

## అంతరాలను పూరించి - తల్లిపాల సంస్కృతిని ప్రోత్సహిద్దాం

(దేశ వ్యాప్తంగా ప్రభుత్వ మరియు ప్రైవేటు ప్రసూతి ఆసుపత్రులలో
ప్రసవిస్తున్న తల్లులకు సహకరించి తల్లి పాల సంస్కృతిని ప్రోత్సహిద్దాం)

Closing the Gap
Breastfeeding Support for All

WABA | WORLD BREASTFEEDING WEEK 2024

### ఈ సంవత్సరం వారోత్సవాల లక్ష్యాలు

1. ప్రసూతి ఆసుపత్రులలో తల్లిపాల సంస్కృతికి వున్న అంతరాలను తెలియజేయడం
2. అంతరాలను పూరించడానికి అవసరమైన వనరులు మరియు ఉపకరణాలు గురించి తెలియపరచడం
3. తల్లిపాల సంస్కృతి వలన తల్లులకు మరియు పిల్లలకు కలిగే ప్రయోజనాలను ప్రభుత్వ అధికారులు మరియు ఆరోగ్య నిపుణులతో చర్చించడం
4. ఇందుకు తగ్గ కార్యచరణపద్ధతులను ఆసుపత్రుల యాజమాన్యాలకు, ఆరోగ్య సిబ్బందికి మరియు విధాన నిర్ణేతలకు తెలియజెప్పడం



# నేపథ్యం:

పిల్లలు ఆరోగ్యవంతులుగా యెదిగి వృద్ధిచెందడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ, యూనిసెఫ్ మరియు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖల వారు

1. బిడ్డపుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ప్రారంభించడం
2. మొదటి ఆరు నెలల వయస్సు వరకు తల్లిపాలు మాత్రమే ఇప్పించడం
3. ఆరు నెలల మీదట అనువైన కుటుంబ ఆహారం అదనముగా ప్రారంభించడం
4. తల్లిపాలు రెండు సంవత్సరముల వయస్సు వరకు (లేదా) వీలైనంత ఎక్కువ కాలం ఇప్పించడం సరి అయిన పోషణవిధానములుగా సిఫార్సు చేస్తున్నారు.

తల్లిపాలవలన కుటుంబానికి, తల్లులకు, పిల్లలకు మరియు దేశానికి కలిగే ప్రయోజనాలు మనందరికి తెలిసిన విషయమే.

పైన పేర్కొన్న విధంగా తల్లిపాలు కొనసాగించక పోవడం వలన కలిగే నష్టాలపై మనదేశంలో 2019సం॥లో జరుపబడిన ఒక అంతర్జాతీయ అధ్యయనంలో ప్రతి సంవత్సరం నీళ్ల విరేచనాలు, నిమోనియా (శ్వాస కోశ జబ్బు)లతో సుమారు ఒక లక్ష మంది 5 సం॥లోపు పిల్లలు మరణిస్తున్నారు. ప్రతి ఏటా 34.7 మిలియన్ల పిల్లలు నీళ్ల విరేచనాలకు, 2.4 మిలియన్ల పిల్లలు నిమోనియా జబ్బులకు, 40,382 మంది పిల్లలు ఊబకాయానికి లోనవుతున్నారు. ఇదే క్రమంలో తల్లిపాలు ఇవ్వకపోవడం వలన ప్రతి ఏటా సుమారు 7000 మంది తల్లులు రొమ్ము క్యాన్సర్, 1700 మంది తల్లులు అండాశయం క్యాన్సర్, 87,000 మంది తల్లులు చక్కెర జబ్బుల బారిన పడుతున్నారు. పైన వివరించిన జబ్బుల చికిత్సకు మన దేశంలో ప్రతి సంవత్సరం సుమారు రూ.727.18 కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నది.

సరిఅయిన పోషణవిధానాలు పాటించినట్లైతే పిల్లలలో కుపోషణ, అధిక బరువు, ఊబకాయం తద్వారా సంభవించే ఆహార సంబంధిత అసాంక్రమిక జబ్బులు (చెక్కెర వ్యాధి, గుండెజబ్బులు, కొన్ని రకాల క్యాన్సర్ జబ్బుల) నివారించవచ్చును. ఇన్ని ఉపయోగాలు వున్నప్పటికి మనదేశంలో తల్లిపాలు ఇచ్చేవారి సంఖ్య అంత ఆశాజనకముగా లేదు. సాధారణ కాన్పు మరియు సిజేరియన్ ఆపరేషన్‌తో ప్రసవించిన తల్లులలో మొదటి గంటలో బిడ్డకు తల్లిపాలు ప్రారంభించడం బిడ్డ ఆరోగ్యానికి చాలా ముఖ్యం. ప్రపంచ ఆరోగ్య సంస్థ, యూనిసెఫ్ వారి "పది సూత్రాల తల్లిపాల ప్రోత్సాహక ప్రణాళిక " (10 Steps to Successfull Breastfeeding) ప్రసూతి ఆసుపత్రులలో పాటించినట్లైతే మొదటి గంటలో తల్లిపాలు ప్రారంభించడం, ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇప్పించడం చాలా సులభ తరం అవుతుంది.

ఈ తల్లి పాల వారోత్సవ కరపత్రికలో
- ప్రసూతి ఆసుపత్రులలో ప్రసవించే తల్లుల సంఖ్య
- అందులో మొదటి గంటలోపే తల్లిపాలు ప్రారంభించే వారి సంఖ్య
- జాతీయ, అంతర్జాతీయ మార్గదర్శకాలు.
- పది సూత్రాల తల్లిపాల ప్రోత్సాహక ప్రణాళిక. ఈ ప్రణాళిక అమలుకు తీసుకోవలసిన చర్యలు
- ఆరు అంశాల ఉపకరణాలు.
- తల్లిపాల సంస్కృతికి ఉన్న అంతరాలు.


వివరించబడినది.

2021 జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే 5 (NFHS 5) ప్రకారం మన దేశంలో 88.6 శాతం ప్రసవాలు ఆసుపత్రులలో జరుగుతున్నవి. కాని ఇందులో గంటలోపల తల్లిపాలు ప్రారంభించే వారి సంఖ్య 41.6 శాతంగా మాత్రమే ఉన్నది.దేశంలోని పలు రాష్ట్రాలలో వైవిద్యంగావున్న ఈ వివరాలు గమనించినట్లైతే ఇందులోని అంతరాలను పూరించడానికి అవసరమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నది.


## జాతీయ మరియు అంతర్జాతీయ మార్గదర్శకాలు

1. 2016 సంవత్సరంలో భారత ప్రభుత్వం ప్రసూతి ఆసుపత్రులలో ప్రసవించే తల్లులకు సహకరించడానికి 'మా' (MAA-Mothers Absolute Affection) అనే 10 సూచనల కార్యక్రమం తీసుకు వచ్చినది.
2. ప్రసూతి ఆసుపత్రులలో ప్రపంచ ఆరోగ్య సంస్థ మరియు యూనిసెఫ్ వారి పది సూచనల తల్లి పాల ప్రోత్రాహక ప్రణాళిక (10 Steps to Successful Breastfeeding) చాలా సం॥గా ఉన్నది.
3. 2017వ సం॥లో భారత ప్రభుత్వ కుటుంబ ఆరోగ్య సంక్షేమ మంత్రిత్వ శాఖ వారు ప్రసూతి ఆసుపత్రులలో"తల్లిపాల నిర్వహణ కేంద్రాల ( Lactation Management Centres ) జాతీయ మార్గదర్శకాలు" తీసుకొచ్చారు. ఇందులో ప్రసూతి గదిలో తల్లులకు సహకరిండానికి తల్లిపాల నైపుణ్యాలపై శిక్షణ తీసుకొన్న ప్రత్యేక సిబ్బందిని (Lactation Counsellors) నియమించాలని వివరించడం జరిగినది.

**జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే - 5 (2021) ప్రకారం ప్రస్తుతం మనదేశంలో మొదటి గంటలో తల్లిపాలు ప్రారంభించే వారు మరియు ఆసుపత్రులలో ప్రసవించే తల్లుల వివరాలు**



## రాష్ట్రాలవారిగా ఆసుపత్రులలో ప్రసవించే తల్లుల వివరాలు, ప్రసవించిన మొదటి గంటలో తల్లిపాలు ప్రారంభించే వారి వివరాలు - జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే - 5 (2021)




పై పట్టికలో వివిధ రాష్ట్రాలలోని వివరాలు పరిశీలించినట్లైతే ప్రసూతి ఆసుపత్రులలో తల్లిపాల సంస్కృతికి ఉన్న అంతరాలు విశదమౌతుంది

# సవాళ్ళు:

మనదేశంలో అత్యధిక ప్రసవాలు ఆసుపత్రులలో జరుగుతున్నందున ప్రసూతి ఆసుపత్రులలో తగు చర్యలు తీసకున్నట్లయితే తల్లి పాల సంస్కృతిని పెంపొందించవచ్చును. ఇటీవల ప్రపంచ బ్యాంకు వారు ఇండియాతో సహా దక్షిణ ఆసియా దేశాలలో జరిపిన అద్యయనంలో క్రింద కనబరచిన తల్లిపాల సంస్కృతికి ఉన్న పలు సవాళ్ళు మరియు అంతరాలు గుర్తించారు.

1. ప్రసవించిన వెంటనే బిడ్డను తల్లినుంచి దూరంగా వుంచడం ముఖ్యంగా సిజేరియన్ ప్రసవాలలో
2. ప్రసూతి ఆసుపత్రులలో తల్లిపాల నైపుణ్యాలపై శిక్షణ తీసుకోని ఆరోగ్య సిబ్బంది వుండటం .
3. పాలపౌడర్ పరిశ్రమల వారి ప్రభావంతో అనవసరంగా పాల పౌడర్ వినియోగించడం.
4. తల్లులకు గర్భిణీ సమయం మరియు బాలింత సమయంలో తల్లిపాల గురించి సరైయిన సమాచారం అందకపోవడం.

# అంతరాలు పూరించడానికి BPNI వారి 6 ఉపకరణాలు

2016 సంవత్సరంలో భారత ప్రభుత్వం ప్రసూతి ఆసుపత్రులలో తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహానికి తీసుకు వచ్చిన పది సూచనల 'మా' కార్యక్రమం ప్రకారం ప్రసూతి ఆసుత్రులలో

1. ఐఎంఎస్ చట్టం అమలు (తల్లిపాల ప్రత్యామ్నాయాలు, పాలబాటల్లు, శిశు ఆహారం-ఉత్పత్తి, సరపఫరా మరియు పంపిణి నియంత్రణ చట్టం 1992, సవరణలతో 2003 నుంచి)
2. లిఖిత పూర్వక తల్లిపాల ప్రోత్సాహక ప్రణాళిక
3. ఈ ప్రణాళిక తప్పని సరిగా అమలు
4. ఆరోగ్య సిబ్బందికి తల్లిపాల నైపుణ్యాలపై తప్పనిసరిగా శిక్షణ
5. గర్భిణీ తల్లులకు, బాలింతలకు తల్లిపాల సంస్కృతికి సహాయ సహకారం అందించడం.
6. 2021వ సంవత్సరంలో బి.పి.ఎన్.ఐ వారు పైన ఉదహరించిన మా కార్యక్రమం మరియు ప్రపంచ ఆరోగ్య సంస్థ వారి పది సూత్రాల తల్లిపాల ప్రోత్సాహక ప్రణాళిక ఆధారంగా AHPI (Association of Health Care Providors of India) వారి భాగస్వామ్యంతో ప్రసూతి ఆసుపత్రులకు"తల్లిపాల శిశుమైత్రి ఆసుపత్రులు" (Breastfeeding Friendly Hospital Initiative -BFHI) గుర్తింపు కార్యక్రమాన్ని తీసుకు వచ్చారు. తల్లిపాల శిశుమైత్రి ఆసుపత్రుల విధానాలైన

- తల్లిబిడ్డ ఒకే గదిలో వుండటం
- బిడ్డకు తల్లిపాలు తప్ప వేరే ఏ ఇతర ఆహారం ఇవ్వకుండా వుండటం

ప్రసూతి ఆసుపత్రులలో తల్లిపాల ప్రోత్సాహనికి చాలా ఉపయోగకరం. https://www.bfhi-india.in/home.php


## 6 ఉపకరణాలు

ఉపకరణం 1




ప్రసూతి ఆసుపత్రి లిఖిత పూర్వక తల్లిపాల ప్రోత్సాహకవిధానం

ఉపకరణం 2




గర్భిణీ స్త్రీలకు తల్లిపాలపై అవగాహన

ఉపకరణం 3




తల్లిపాల ప్రోత్సాహక పద్ధతుల అమలు తీరుపై పర్యవేణక్ష

ఉపకరణం 4




18 సూచికలతో పర్యవేక్షణ

ఉపకరణం 5




ప్రసూతి ఆసుపత్రి సిబ్బందికి ప్రపంచ ఆరోగ్య సంస్థ వారి పది సూత్రాల తల్లిపాల ప్రోత్సాహం పై 4 రోజుల శిక్షణ

ఉపకరణం 6




ఆరోగ్య కార్యకర్తలు మరియు సామాజిక కార్యకర్తలకు యీ విషయాలపై నాలుగు రోజుల శిక్షణా కార్యక్రమం

*Tool 1 to 4 can be downloaded free, for tool 5 & 6, kindly contact BPNI at bpni@bpni.org*

## తల్లిపాల సంస్కృతికి వున్న అంతరాలను పూరించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ వారి పది సూత్రాల తల్లిపాల ప్రోత్సాహక విధానం, దానికి అనుగుణంగా 2016 సం॥లో భారత ప్రభుత్వం వారు ప్రసూతి ఆస్పుతులలో తల్లిపాల సంస్కృతి సంరక్షణకు ప్రవేశపెట్టిన పది సూచనల 'మా' కార్యక్రమం చక్కగా నిర్వహించి అమలు చేయవలసిన అవసరము ఎంతైనా ఉన్నది.

# 2018వ సం॥లో సవరించబడిన ప్రపంచ ఆరోగ్య సంస్థ వారి పది సూచనల తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహ పద్ధతులు

**కీలక విధానాల నిర్వహణ**

1. ప్రపంచ ఆరోగ్య సంస్థ సంబంధిత సమావేశ తీర్మానాలను అనుసరించి అంతర్జాతీయ తల్లిపాల ప్రత్యామ్నాయాల మార్కెటింగ్ చట్టం అమలు
2. శిశువులకు అహారము అందించే పద్ధతులపై ఒక లిఖిత ప్రణాళిక ఆసుపత్రి సిబ్బందికి మరియు తల్లిదండ్రులకు అందుబాటులో ఉంచడం.
3. లిఖిత ప్రణాళిక అమలు తీరు తరుచుగా పర్యవేక్షిస్తూ నమోదు చేయడం
4. తల్లులకు సహకరించడానికి ఆసుపత్రి సిబ్బంది తల్లిపాల ప్రాముఖ్యతపై చక్కటి అవగాహన కలిగి మరియు తల్లిపాలు అందించే మెలకువలపై నైపుణ్యాలు తెలుసుకొని ఉండడం.

**గర్భిణీ స్త్రీలు మరియు తల్లులకు సహకరించవలసిన కొన్ని ముఖ్య విషయాలు**

1. ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలు మరియు వారి కుటుంబ సభ్యులకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించడం
2. బిడ్డ పుట్టిన వెంటనే బిడ్డను తల్లి దగ్గరకు చేర్చి అవిరామ తల్లి-బిడ్డ చర్మ స్పర్శతో వుంచి ఏ మాత్రం ఆలస్యం చేయకుండా బిడ్డకు తల్లిపాలు అందించేలా సహకరించడం.
3. తల్లిపాలు ప్రారంభించినప్పటి నుంచి తల్లిపాలు కొనసాగించడానికి సహకరించడం, ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే వాటిని అధిగమించడానికి సహకారం అందించడం.
4. వైద్యరీత్యా అవసరమైతే తప్ప తల్లిపాలకు బదులు ఏ యితర ఆహారము బిడ్డకు ఇవ్వకుండా చూడడం.
5. 24 గంటలు తల్లిబిడ్డ ఒక్కటిగా ఉండేలా చూడడం
6. పిల్లలను గమనిస్తూ వారిలో ఆకలి సంకేతాలను గుర్తించి తల్లిపాలు అందించేలా తల్లులకు సహకరించడం.
7. పాల బాటిళ్లు, పాల పీకలు వినియోగమువలన కలిగే నష్టాలను తల్లులకు వివరించడం.
8. ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయి ఇంటికి వెళ్ళిన తరువాత తల్లిపాలు అందించే విషయాలలో తల్లులకు ఏవైన సమస్యలు వచ్చినట్లయితే ఏ సమయములోనైన ఆసుపత్రిలో, వారికి సహకరించేలా సిబ్బందిని సిద్దముగా ఉంచడం. (డబ్ల్యూ.హెచ్.ఓ. - 2022)






మా ఆసుపత్రి తల్లిపాల శిశు మైత్రి ఆసుపత్రిగా గుర్తింపు పొందిన తర్వాత ప్రసూతి ఆసుపత్రి సిబ్బంది, నర్సింగ్ అధికారులు, మెడికల్ పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులు, వైద్యాధికారులు, గర్భిణీ స్త్రీల ఔట్ పేషెంట్ విభాగం, ప్రసూతి గది, శస్త్ర చికిత్స గది, చిన్న పిల్లల వార్డు, బాలింత వార్డు, నవజాత శిశువుల వార్డులలో పది సూత్రాల తల్లిపాలు ప్రోత్సాహం చక్కగా అమలు అవుతున్నది.

**కమాండ్ ఆసుపత్రి (సదరన్ కమాండ్) పూనా, మహారాష్ట్ర**

మా ఆసుపత్రి తల్లిపాల శిశు మైత్రి ఆసుపత్రిగా గుర్తింపు పొందిన తర్వాత ఆసుపత్రిలో బిడ్డపుట్టిన గంటలోనే తల్లిపాలు ప్రారంభించడం మరియు పది సూత్రాల తల్లిపాల ప్రోత్సాహక పద్దతులు చక్కగా అమలు జరుగుతున్నది.

**తల్లిపిల్లల అంకుర ఆసుపత్రి, బోడుప్పల్, హైదరాబాదు**

---

## అంతరాలు పూరించడానికి కార్యాచరణపద్ధతలు

**ప్రభుత్వం నుండి**

ప్రతి రాష్ట్రంలోని
- ప్రసూతి ఆసుపత్రులలో పర్యవేక్షణ,
- ఐఎంఎస్ చట్టం అమలు
- 'మా' పథకం అమలు
- తల్లిపాల ప్రోత్సాహానికి శిక్షణపొందిన ప్రత్యేక సిబ్బందిని విధులలో ఉంచడం.
- ప్రైవేటు ప్రసూతి ఆసుపత్రులను భాగ స్వాములుగా చేసి 'మా' కార్యక్రమం అమలు చేయడం

**ఆసుపత్రుల యాజమాన్యం నుండి**
- పైన చెప్పబడిన ప్రభుత్వ విధానాలు వారి ఆస్పుతులలో ప్రత్యేక తల్లిపాల కమిటీని నియమించి వారి ద్వారా అమలు అయ్యేల చూడటం

**చిన్నపిల్లల వైద్యులు, స్త్రీల వైద్యులు, నవజాత శిశు వైద్యులు**
- పై ప్రభుత్వ విధానాలు అమలుకు సహకరించడం, ప్రసూతి ఆసుపత్రులలో "తల్లి స్వంత పాల బ్యాంకింగ్ " (Mother's Own Milk Banking) ఏర్పాటుకు కృషి చేయడం.

**బిపిఎన్ఐ సభ్యులు**
- స్థానిక ప్రసూతి ఆసుపత్రులలో యాజమాన్యానికి ప్రభుత్వ విధానాలు అమలుకు తగిన సహకారం అందించడం
- ప్రసూతి ఆసుపత్రులు తల్లిపాల శిశు మైత్రీ ఆసుపత్రులుగా గుర్తింపు తీసుకురావడానికి ప్రయత్నం చేయడం


*References*

[1] Walters D, Phan L, Mathisen R. The Cost of Not Breastfeeding: Global Results from a New Tool. Health Policy and Planning. 2019 June 24. Available from: https://www.aliveandthrive.org/en/country-stat/india

[2] https://www.bfhi-india.in/evidence-on-c-section-and-early-breastfeeding

[3] Pérez-Escamilla, R., Martinez, J. L., and Segura-Pérez, S. (2016) Impact of the Baby-friendly Hospital Initiative on breastfeeding and child health outcomes: a systematic review. Maternal & Child Nutrition, 12: 402–417. https://onlinelibrary.wiley.com/doi/full/10.1111/mcn.12294

[4] Ten steps to successful breastfeeding (revised 2018) https://www.who.int/nutrition/bfhi/ten-steps/en/

[5] World Bank. 2019. South Asia-Baby-Friendly Hospital Initiative in South Asia: Implementing Ten Steps to Successful Breastfeeding-India, Nepal, and Bangladesh Challenges and Opportunities (English). Washington, D.C.: World Bank Group. http://documents.worldbank.org/curated/en/916891573111241173/South-Asia-Baby-Friendly-Hospital-Initiative-in-South-Asia-Implementing-Ten-Steps-to-Successful-Breastfeeding-India-Nepal-and-Bangladesh-Challenges-and-Opportunities



bpni
putting child nutrition at the forefront of social change

IBFAN
defending breastfeeding

**Breastfeeding Promotion Network of India (BPNI)**

Address: BP-33, Pitampura, Delhi 110 034. Tel: +91-11- 42683059

bpni@bpni.org
http://www.bpni.org
@bpniindia
@bpni.org
https://www.youtube.com/user/bpniindia
idecide4me


**ABOUT BPNI**

The Breastfeeding Promotion Network of India (BPNI) is a 32 years old registered, independent, non-profit, national organisation that works towards protecting, promoting and supporting breastfeeding and appropriate complementary feeding of infants and young children. BPNI works through policy analysis, advocacy, social mobilization, information sharing, education, research, training and monitoring the company compliance with the IMS Act. BPNI serves as the global secretariat for World Breastfeeding Trends Initiative (WBTi) programme, that analyses policy & programmes and galvanises action at country level in different regions of the world. BPNI is part of the International Baby Food Action Network (IBFAN)

**BPNI's ETHICAL POLICY**

BPNI does not accept funds or any support from the companies manufacturing baby foods, feeding bottles or infant feeding related equipments. BPNI does not associate with organizations having conflicts of Interest. BPNI request everyone to follow this ethical stance while celebrating World Breastfeeding Week.


Written and edited by: Dr. Arun Gupta, Dr. Nupur Bidla, Ms. Reema Dutta and Ms. Prachi

Designed by: Amit Dahiya

BPNI acknowledge with thanks to World Alliance for Breastfeeding Action (WABA) for initiating WBW 2024 & use of Logo

WBW 2024 Telugu Action Folder
Resource: BPNI's WBW 2024 English Action Folder
Telugu Translation by:



**Dr. K. Kesavulu**
Central Co-ordination Committee Member-BPNI
South Zone Coordinator: BPNI Trainings
President: IAP Sri Sathya Sai District Branch,
President: NNF Sri Sathya Sai District Branch,
CIAP 2024 EB Member, AP
Former Civil Surgeon Paediatrician &
Medical Superintendent Dist. Hospital,
Hindupur - 515 201. Sri Sathya Sai Dt. A.P.
email: doctorkesavulu@gmail.cim